## డియర్ డిటెక్టివ్ రీడర్స్ ఇది నిజంగా జరిగిన హత్యా? లేక ప్రమాదవశాత్తూ జరిగిన మరణమా? మీరే చెప్పండి

# గ్యాస్ స్టవ్




సాయంత్రం ఆరు దాటుతోంది.

పక్షులు చెట్లమీది గూళ్లను చేరుకుంటున్నాయి. ఆకాశం ఎర్రగా కొంత అందంగానూ, కొంత క్రూరంగానూ ఉంది.

మేపడానికి తీసుకెళ్ళిన గేదల మందలూ, గొర్రెల గుంపులూ ఇళ్లకు మళ్ళుతున్నాయి.

ఆ ప్రాంతం హైదరాబాద్ నగరాన్ని ఆనుకుని ఉన్నప్పటికీ మారుమూల పల్లెటూరును గుర్తుకు తెస్తుంది.

శ్మశానాన్ని ఆనుకుని ఉన్న చిన్నసందు గుండా పోతే ఆ ఇల్లు వస్తుంది ఆ యిల్లు...!

ఏ ఇల్లయితే అంతకు ఒక్క క్షణం క్రితం వరకు పసి పిల్లల ఆటలతో, వచ్చే పోయేవాళ్ల కబుర్లతో కళ కళ లాడుతూ ఉందో...ఆ ఇల్లు ఉన్నట్లుండి శోకంతో, అరుపులతో, మంటలు, పొగలతో నిండిపోయింది.

ఒక్కక్షణం జరగరాని ఘోరం జరిగిపోయింది. ఆ ఇంటి కోడలు శారద వంటింట్లో అగ్ని ప్రమాదానికి గురై అరవై శాతం ఒళ్లు కాలి హడావిడిగా దగ్గర్లో ఉన్న హాస్పటల్లో జాయిన్ కాబడింది.

ఆ ఇంటి యజమాని పేరు రామబ్రహ్మం. ఆయన కొడుకు పేరు సుందరం,

హాస్పటల్లో డాక్టర్లు కొంత టైము గడిస్తే గాని శారద పరిస్థితి చెప్పలేమన్నారు. చివరికి ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ శారద చచ్చి పోయింది. ఆమె భర్త సుందరం హృదయవిదారకంగా రోదించాడు. సుందరం తండ్రి రామబ్రహ్మం దిగులుగా దేపిలో ఓ స్తంభానికి శిల్పంలా ఆనుకుని కూర్చున్నారు.

శారద అంత్యక్రియలు జరిగాయి. అయితే ఆ రోజే శారద తల్లిదండ్రులు అన్న లక్ష్మణ్ సుందరం మీద విరుచుకుపడ్డారు.

"రేయ్! నువ్వే.... నువ్వేరా మా శారదను చంపింది" అంటూ.

చివరికి పోలీసు రిపోర్టు కూడా ఇచ్చారు.

** ** **

ఆటోలోంచి దిగేరు రామబ్రహ్మం, సుందరం.

గేటు బయట గోల్డ్ నేమ్ ప్లేట్‌లో 'బ్రహ్మ దేవ్, ప్రైవేట్ డిటెక్టివ్' అన్న బోర్డు చూశాక కాలింగ్ బెల్ నొక్కారు.

"ఊ! చెప్పండి" అడిగాడు బ్రహ్మదేవ్.

"మేం అన్యాయంగా ఇరుక్కుపోయామండీ. ఈ మధ్య ఎక్కడ చూసినా వినిపిస్తున్న కట్నం చావుల దృష్ట్యా ఎవరైనా మమ్మల్ని అనుమానించడానికి అవకాశమైతే ఉంది కాని మేం నిర్దోషులం. నమ్మండి" ప్రాధేయపూర్వకంగా చెప్పేడు రామబ్రహ్మం.

"నిజమండీ. ప్లీజ్. శారద వాళ్ళ తరఫు నుండి కట్నం తాలూకు బాకీ మాకు రావాల్సి ఉన్నమాటనైతే నిజం. నాకూ కొన్ని డబ్బులిబ్బందులు ఉన్నమాట వాస్తవమే. నేను నాలుగైదు సార్లు శారదను తిట్టి డబ్బుయి తెమ్మని చెప్పింది నిజమే. అయితే ఆ పాడు డబ్బుం కోసం ఒక మనిషి నిండు ప్రాణం తీసేంత కర్కోటకులమైతే కాము-మేము" సుందరం చెప్పాడు.

"చూడండి. మీరు నిజంగా నిర్దోషులైతే నేను నా శాయశక్తులా మిమ్మల్ని రక్షించడానికే ప్రయత్నిస్తాను. మీ గురించిన వివరాలు చెప్పండి"

ఆ తర్వాత వాళ్లా వివరాలు చెప్పారు. అయితే అందులో కేసుకు ఉపకరించే పాయింట్లు పెద్దగా ఏమి లేవు.

"ఒకసారి మీ ఇల్లు చూద్దామా"

** ** **

"చూడండి. ఇదే మా వంటిల్లు" వంటిల్లు కాలి పోయిన వాసన వేస్తోంది. అగ్ని ప్రమాదం వల్ల నాలుగు గోడలు కమిలిపోయిన వర్ణంలోకి మారి ఉన్నాయి.

సిమెంట్‌తో కట్టిన అరుగులాటి దానిమీద గ్యాస్ స్టవ్, దాని కింద గ్యాస్ సిలెండరూ ఉన్నాయి. పైపు కాలి పోయి ఉంది. స్టవ్‌కు ఇటూ అటూ స్టీలు డబ్బాలూ వరసగా పేర్చి ఉన్నాయి.

బ్రహ్మదేవ్ దృష్టి గోడమీద ఉన్న స్విచ్ మీదికి పోయింది. ఆ స్విచ్ ఓ వైపున కరిగి పోయి ఉంది.

"ఈ స్విచ్ వంటింటిలైట్‌దే కదా" అనడిగాడు.

అవునన్నట్టు తలూపాడు రామబ్రహ్మం.

తరువాత ఆ వంటికి కిటికీలుగానీ ఏలాంటి వెంటిలేషన్ లేదనే విషయం గ్రహించాడు బ్రహ్మదేవ్.

"అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎవరెవరున్నారు. అంటే మీ ఇంట్లో వాళ్లు కాకుండా బయటివాళ్ళు!"

"బయటి వాళ్ళంటే శారదా వాళ్లన్నయ్యా. లక్ష్మణ్ కూడా ఉన్నాడు"

తలూపాడు ఆలోచిస్తూ బ్రహ్మదేవ్.

"ఎన్నాళ్ళనించి ఉన్నాడు"

"ఎన్నాళ్లో ఎక్కడ... అప్పుడే బస్సుదిగి వచ్చాడు. వచ్చిన అరగంట, గంటకు ఈ ఘోరం జరిగిపోయింది."

"లక్ష్మణ్‌తో పాటు ఇంకా ఎంత మంది వాళ్ల అన్నదమ్ములు?"

"లక్ష్మణ్ తరువాత శారద, ఆ తర్వాత ఓ తమ్ముడు అంతే?

"వాళ్ల కుటుంబ పరిస్థితి ఎల్లా ఉంటుంది మా మూలుగా. అంటే డబ్బు ఇబ్బందులు గట్రా...?" అడిగాడు బ్రహ్మదేవ్.

"పెద్దగా ఉన్నవాళ్లేమీ కాదు. అయితే మాకూడా కట్నం బాకీ పెట్టింది."

బ్రహ్మదేవ్ ఆలోచనలో పడ్డాడు.

లక్ష్మణ్ పిలిపించబడ్డాడు.

"చూద్దానికి అతను కొత్త పల్లెటూరు టైపు



# రమణజీవి

ఉన్నాడు.

"లక్ష్మన్న అంటే మీరేనా" బ్రహ్మదేవ్.

"అవున్సార్ నేనే" లక్ష్మన్న గొంతు పొడిగా ఉన్నా పొడి కంటే తెలియనితనమే ఎక్కువని అనిపించింది బ్రహ్మదేవ్‌కు.

"మీరు సుందరం గారికి ఎంతివ్వాల్సి ఉంది?"

"అయిదు వేల దాకా ఇవ్వాలి"

"మొన్న నువ్వొచ్చింది ఆ విషయం మాట్లాడ్డానికేనా"

"అవును అది చెప్దామనే.... అయితే...." లక్ష్మన్న కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

"నువ్వు రాగానే నీ పెళ్లాంతో ఏమీ మాట్లాడేవా"

"ఆ.....! వంటింట్లోంచి నాతో మాట్లాడుతున్నా. పూర్తిగాక ముందే పక్కింటావిడ భర్తకు యాక్సిడెంటయిందని తెలిసి గబగబా పోతూ రెండు నిమిషాల తర్వాత అన్నం దించి, స్టవ్ ఆర్పేయమని చెప్పిపోయింది"

బ్రహ్మదేవ్ కనుబొమలు ముడిపడ్డాయి.

"ఇంతకు ముందు నువ్వెప్పుడైనా గ్యాస్ స్టవ్ వాడావా"

లక్ష్మన్న తల అడ్డంగా ఊపాడు లేదన్నట్టు.

ఈసారి కథ ఇక్కడితే ఆపేస్తున్నాను. తరువాతి బ్రహ్మదేవ్ ప్రశ్నతో లక్ష్మన్న చెప్పిన జవాబుతో కేసు పరిష్కారమైపోయింది. అదేమిటో కనిపెట్టాలి మీరు. సరిగ్గా రాసినవారికి వంద రూపాయల బహుమతి. చాలామంది సరిగా రాసినా వ్యాసాన్ని అధికం దిస్తూ వాళ్ల ఫోటోలు, ఆ వారంలో వారి ప్రచురిస్తుంది ఉదయం వీక్లీ! ప్రచురిస్తుంది. కనుకమీరు 'గ్యాస్ స్టవ్' అని రాయడం మరిచిపోయి ఫోటోలు పంపడం మరవకండి! *

## ఆకాశరామన్న సొల్యూషన్

పద్మను బెదిరించేవారికి ఆకాశరామన్న చేసిన ప్రయత్నాల్లో అంటే బీరువాలో బట్టల మధ్య పుర్రె బొమ్మ పెట్టడము. రాత్రి పక్కమీద ఎర్ర రంగు నీళ్లు చల్లడము పక్క ఆమె తమ్ముడికే అవకాశం వుంది. కాబట్టి పద్మ ఆకాశ రామన్నను చూసి నిశ్చేష్టురాలయింది.

విజేతలెవరూ లేరు.

# అక్షరమథనం

## అమూల్యమైన రహస్య చిత్రాలు




ఆయన హృదయంలో కవిత ఒక రహస్య చిత్రం. మరీ పరిశీలించి పరిశీలనగా చూస్తే ఎంతో భావం నిగూఢంగా కనిపిస్తుంది. ఎందుకంటే బయటపెట్టిన అక్షరాలను గమనించినా పద్య పదాలుగా కూర్చి వాక్యాలుగా కాకుండా అక్షరాలే ఉంచినవే ఈ కవితా చిత్రాలు. అందుకే ఇవి అమూల్యమైనవి.

ఆయన పేరు అయిలయ్య. కష్టపడి పైకి వచ్చిన వాడని, చిత్తశుద్ధితో పనిచేసేవాడని ఆయన గురువు ప్రొఫెసర్ పేర్వారం జగన్నాథం సర్టిఫికెట్ ఇచ్చారు. కవికి ఇంతకన్నా ఇంకేం కావాలి. కష్టపడడం, చిత్తశుద్ధితో పనిచేసే గుణం ఎవరికైతే ఉంటుందో తప్పకుండా అతడు అభివృద్ధి పథంలో పయనించగలడు. పైగా ఆయన విద్యార్థుల్ని భాషాగంగా బోధించేవాడని, సాహిత్యం అధ్యయనం చేసే జిజ్ఞాస ఉన్నవాడని చెప్తూ ఆయన వ్యక్తిత్వానికి మరో రెండు మార్కులు వేశారు. అదే వాక్యాలు 'రవిగాంచని చోట కవిగాంచును' వెనుకటికి ఓ మహాకవి అన్నారు. ఈ కవి విషయంలో అక్షరాలా ఆ మాట నిజం అనిపిస్తుంది.

ఏమంటే మరణించిన తరువాత ఎలా మానవుడు ఎలా మాట్లాడగలడు చెప్పండి. సాధారణ మానవుడు మాట్లాడలేడు కాని కవి మాత్రం ఊహించి కవిత్వంలోకి అన్వయించుకొని ఆ భావాలను మనముందు ఉంచుతాడు. అందుకు ఉదాహరణ అయిలయ్య "నేను శవం" శీర్షికన రాసిన కవిత, అందులో "ఇప్పుడు మీరేడ్చినా నేను బతకను నేను బతికినన్నాళ్ళూ నవ్వాలే. చచ్చిన తరువాత నేను వెకిలోట్ల కోసం వేస్తున్న మీ దుఃఖాన్ని మానే" అంటాడు. ఇందులో సమాజ ప్రభావం ఇతనిపై ఎంత ఉందో అర్థం అవుతుంది. సమాజంపై ఇతనికి ఎలాంటి అభిప్రాయం ఉందో మనకు అవగాహన అవుతుంది. పైగా ఇది చదువుతున్న ప్రతి వాడు తన గుర్తే చెప్పుకుంటున్నామా అన్న అనుభూతి కలుగుతుంది. సమాజంలోకి చొచ్చుకుపోయి కవిత రాయడమే ఇలాంటి భావాలు అతనిలో రావడానికి కారణం.

అదేవిధంగా నవ్వుకు "మీ విషాద సన్నివేశం" యా శీర్షిక రాసిన కవితలో "కన్నీళ్ళన్నీ పలుపలూ రాలుస్తారెందుకు శవం వేలికి వేయున్న ఉంగరం కోసమే అయితే శవం కాలియున్న బంగారు కడియం కోసమే అయితే ఇంత దుఃఖం అవసరం లేదేమో అని అంటాడు. అయితే ఇలా దుఃఖిస్తే చచ్చినవాడు ఉలిక్కి పడేలా నవ్వొస్తుంది అంటాడు. అంటే చచ్చినవాడు ఏ మనుకున్నా లెక్కచేయననే భావం కూడా ఇందులో నర్మగర్భంగా కనిపిస్తుంది. ఊపిరి మింగిన ఉరితాళ్ళు చెప్పి రాసిన శిరస్సుల కథల ఆలోచనలు కవి కలం నుంచి రాలిపడడం విచిత్రమే.

ఇలాంటి 20 కవితలున్న 'రహస్య చిత్రం' చదవగలిగే ప్రతివారిని ఆకట్టుకుంటుంది.

రచయితలు సమీక్షార్థం 'అక్షర మథనం శీర్షికకు రెండు గ్రంథాలను పంపిస్తే అనుభవజ్ఞులైన వేత గ్రంథసమీక్ష చేయించి ప్రచురిస్తాం.

(రహస్య చిత్రం—రచయిత అయిలయ్య. వెల 6 రూపాయలు. ప్రతులకు: బన్నా కనకలక్ష్మి, ఇంటి నెంబర్: 18–56, శాంతినగర్, నర్సంపేట; వరంగల్–506132)

—టి.వి.సూరి

## చెట్టుకాని చెట్టు

చెట్టు అన్న తర్వాత దానికి ఉండాల్సిన ప్రధాన లక్షణాలు రెండు. అవి ప్రధానంగా కాండం, పొడవైన వేళ్ళు. ఈ రెండూలేక పోయినా కూడా అరటిని "చెట్టు" అనే అంటున్నాం. తెలుగులోనే కాదు ఇంగ్లీషులోకూడా దీనిని చాలా మంది "బనానా ట్రీ" అనే అంటారు. నిజానికి అరటి ఒక గుల్మం. దీనికి అసలైన వేళ్ళు ఉండవు. ఉండేది దుంప మాత్రమే. దుంపకి వేళ్ళలా కనిపించేవికూడా నిజమైన వేళ్ళు కావు. అలాగే నిజానికి కాండంగా కనిపించేది అనేక పొరల సమ్మేళనం. గుల్మమైనా, చెట్టు అయినా అరటి అరటే. దానికదే సాటి.

—కె ఆర్ కె మోహన్